ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 172 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 30 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



‘మేడ్ ఇన్ ఇండియా’
## ఉత్పత్తులనే కొనుగోలు చేయండి
### ప్రధాని మోదీ పిలుపునిచ్చారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): రాబోయే పండుగల్లో ‘మేడ్ ఇన్ ఇండియా’ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం తన రేడియో కార్యక్రమంలో మన్ కీ బాత్‌లో ప్రసంగించారు. ఇది ‘మన్ కీ బాత్’ 114వ ఎపిసోడ్. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ రేడియో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకుంది. నీటి సంరక్షణ కోసం మహిళా రైతులు చేస్తున్న సహకారాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. రానున్న పండుగల సందర్భంగా ..మిగతా 2లో

మహిళల ఆరోగ్యానికి
## అధిక ప్రాధాన్యత
### వైద్యశాలల సంఖ్య పెంచుతాం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్-2024 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని తమ ప్రభుత్వం నమ్ముతున్నదన్నారు.




**మరిన్ని ఆసుపత్రులు..**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళాభ్యుదయం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని సీఎం వివరించారు. కుటుంబంలో కీలక బాధ్యతలు నిర్వహించే మహిళల ఆరోగ్యం చాలా కీలకమని తమ ప్రభుత్వం భావిస్తోందని, అందుకే రాబోయే రోజుల్లో మహిళల కోసమే మరిన్ని ఆసుపత్రులు నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరముందని, అప్పుడే సమాజంలో మంచి మార్పు వస్తుందని వ్యాఖ్యానించారు.

**కేన్సర్‌పై పోరాటం..**

జీవనశైలి, కాలుష్యం, మారుతున్న పరిస్థితుల కారణంగా దేశవ్యాప్తంగా రోజు రోజుకీ కేన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోందని, ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు పెరుగుతున్నాయని, దీనిపై మహిళలకు అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. ముందస్తు పరీక్షలు నిర్వహించటం వల్ల సమస్యను వీలున్నంత మేర కట్టడి చేయవచ్చని వివరించారు.

**మీ ఆలోచన బాగుంది..**

బ్రెస్ట్ కేన్సర్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సుధా రెడ్డి, ఎంఈఐఎల్ ఫౌండేషన్ సంయుక్తంగా ‘పింక్ పవర్ రన్ 2024’ కార్యక్రమాన్ని నిర్వహించటం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ముఖ్యమంత్రి అభినందించారు. ఆదివారం ఉదయం 5.30 గంటలకు గచ్చిబౌలి స్టేడియం ..మిగతా 2లో

ప్రజాస్వామ్య తెలంగాణ అంటే ఏంటో
## మా పాలనతో చూపిస్తాం
### అభివృద్ధి, స్వేచ్ఛ లక్ష్యాలతో పనిచేస్తున్నాం

హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్
పేదల పేరుతో బిల్డర్ల అక్రమాలకు చెక్ పెడతాం
మూసీనదికి పునర్వైభవం తెచ్చి తీరుతాం
మీ మేధస్సు తెలుగువారికి ఉపయోగపడాలి
యూఎస్ మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రాంలో డిప్యూటీ సీఎం



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చూసిన ఏకపక్ష, నియంతృత్వ పాలనకు భిన్నంగా పూర్తి ప్రజాస్వామికమైన పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన జరుగుతోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తన అధికారిక విదేశీ పర్యటనలో భాగం గా ఆదివారం సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అభివృద్ధి, స్వేచ్ఛ ప్రధాన అంశాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని, అమెరికాలోని తెలుగువారి మేధస్సు ఉభయ తెలుగు రాష్ట్రాల వికాసానికి దోహదపడాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

**రాక్స్, లేక్స్, పార్క్‌లు**

హైదరాబాద్ అంటే ఒకప్పుడు రాక్స్, లేక్స్, పార్క్‌లు గుర్తుకొచ్చేవని, మారిన పరిస్థితుల్లో అవన్నీ మాయమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల కాలంలోనే తెలంగాణలో వందల చెరువులు మాయమయ్యాయని, పట్టణ, నగర ప్రాంతాల్లో నదీ గర్భంలో ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని, ఇకనైనా ఆ పని ఆపకపోతే భవిష్యత్తు తరాలు ప్రమాదంలో పడకతప్పదన్నారు. హైదరాబాద్‌లోని లేక్స్ మాయమైతే, ఇటీవల వరదల ధాటికి విజయవాడ ఎలా విలవిలలాడిందో అలాంటి పరిస్థితే వస్తుందని వివరించారు. జలవనరుల సంరక్షణ, ఆక్రమణలకు ..మిగతా 2లో

ప్రభుత్వ భూమి అంగుళం కూడా
## ఆక్రమణకు గురి కానివ్వొద్దు
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహసీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా ..మిగతా 2లో





## నస్రుల్లా మృతిపై ఐరాసకు ఇరాన్
### హెజ్బొల్లా చీఫ్ హత్యను సమర్థించిన అమెరికా
### ఇజ్రాయేల్ వైమానిక దాడుల్లో హెజ్బొల్లా చీఫ్ హతం
### ఉగ్రవాదులపై యుద్ధంలో మద్దతు ఉంటుందన్న బైడెన్
### బహిరంగంగా సంతాపం ప్రకటించిన ఇరాన్ సుప్రీమ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): లెబనాన్‌పై ఇజ్రాయేల్ దాడుల్లో హెజ్బొల్లా అధినేత షేక్ హసన్ నస్రల్లా హతమయ్యారు. బీరుట్‌లో తాము జరిపిన శక్తివంతమైన వైమానిక దాడిలో నస్రల్లా మృతిచెందినట్టు ఇజ్రాయేల్ సైన్యం ప్రకటించింది. దీనిని హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థ కూడా ధ్రువీకరించింది. ఈ క్రమంలో లెబనాన్ సహా పశ్చిమాసియాలో తక్షణమే ఇజ్రాయేల్ దాడులు నిలిపివేసేలా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశం కావాలని ఇరాన్ కోరింది. అయితే, నస్రల్లా హత్యను సమర్థించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఇది సరైన చర్య అని ..మిగతా 2లో

## రియల్ ఎస్టేట్ వ్యాపారిలా రేవంత్ తీరు
### బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయిస్తామంటే చూస్తూ ఊరుకోం
### సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): మూసీ పరీవాహక ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పర్యటన చేపట్టింది. హైదర్‌షా కోటలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, గంగుల, మల్లారెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతల పర్యటన దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల బృందానికి మద్దతుగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానికులు నినాదాలు చేశారు. స్థానికులకు హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం భరోసా కల్పించింది. అంతకుముందు తెలంగాణ భవన్ నుంచి హైదర్‌షాకోటకు బయల్దేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందాన్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో నేతలు, పోలీసులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. రాష్ట్రంలో సమస్యలను పక్కన పెట్టి, రూ.లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేపట్టడం ఏంటని హరీశ్‌రావు, సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, పథకాలకు డబ్బులు లేవంటూనే మూసీ డీపీఆర్‌కే రూ.1500 కోట్లు ఖర్చు చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. హైదర్‌షాకోటలోని మూసీ పరీవాహక ..మిగతా 2లో






## మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. జమ్ముకశ్మీర్‌లోని కఠువా జిల్లాలో ఆదివారం ఆ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయన అదుపు తప్పి పడపోబోయారు. దీంతో అక్కడున్న నేతలు ఖర్గేను పట్టుకున్నారు. వెంటనే నీరు తాగించారు. అయినప్పటికీ ఆయన ప్రసంగాన్ని మాత్రం ఆపలేదు. పార్టీ నేతలు ఆయనను పట్టుకుని నిలబడి ఉండగా ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వెంటనే పార్టీ అగ్రనాయకత్వం జమ్ముకశ్మీర్ నేతలను అప్రమత్తంగా ఉండమని సూచించింది. అనంతరం కఠువా ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం పార్టీ నాయకులు ఖర్గేని తీసుకెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు- బీపీ సమస్య ఉన్నట్లు గుర్తించారు. అదే సమయంలో మల్లికార్జున ఖర్గే ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన కుమారుడు ప్రియాంక్ ఖర్గే సోషల్ మీడియాలో వెల్లడించారు.

## తిరుమలలో మరోసారి చిరుత కలకలం
### మెట్టు మార్గంలో చూసినట్లు చెబుతున్న భక్తులు



తిరుమల: సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): అసలే చిరుత సంచారంతో కోనసీమ, కాకినాడ జిల్లాల ప్రజలు కొన్నిరోజుల నుంచి భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో తిరుమల క్షేత్రంలోనూ పులి సంచారంతో శ్రీవారి భక్తుల్లో ఆందోళన నెలకొంది. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో మళ్లీ చిరుతను సంచరించడం కొందరు భక్తులు గమనించారు. ఈ విషయంపై టీటీడీ భద్రతా సిబ్బందికి కొందరు భక్తులు సమాచారం అందించారు. తిరుమల ..మిగతా 2లో

## ప్రజాస్వామ్య తెలంగాణ అంటే ఏంటో
# మా పాలనతో చూపిస్తాం

మొదటి పేజీ తరువాయి...



గురైన ప్రభుత్వ ఆస్తులను సంరక్షించటం తాము చేస్తున్న ప్రయత్నాలను కొందరు రాజకీయం చేయటం దురదృష్టకరమన్నారు. మూసీ ప్రక్షాళన చేపట్టి, ఆ నదికి తిరిగి పునరుజ్జీవాన్ని తేవటమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

**పేదల పేరుతో బిల్డర్ల దందా**

పేదవాళ్లను అడ్డంపెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ధన, ప్రాణ, ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, అందులో భాగంగా చెరువులను రక్షించి, భవిష్యత్తు తరాలకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపటినట్లు చెప్పారు. మూసీ నదిలో మంచినీరు పారించడం, పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వనరులను గుర్తించి పద్ధతి ప్రకారం వాటిని వినియోగిస్తామన్నారు. కాలిఫోర్నియాలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**అందుకే హైడ్రా..**

హైదరాబాద్‌లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు పేదలను అడ్డుపెట్టుకుని భవన నిర్మాణాలు చేస్తున్నారని, హైడ్రా దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా, పేదలను తెరమీదికి తీసుకొచ్చి నానా యాగీ చేస్తున్నరని భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, అందులో భాగంగానే హైడ్రా తన పని తాను చేస్తోందన్నారు. చెరువులను రక్షించి, భవిష్యత్తు తరాలకు అందించటం అందరి భాధ్యత అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వనరులను గుర్తించి పద్ధతి ప్రకారం వాటిని వినియోగిస్తామన్నారు.

**మూసీ పునరుజ్జీవం**

మూసీ పునరుజ్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి, పునరావాస చర్యలు చేపడుతున్నామన్నారు. వారంతా మంచి వాతావరణంలో బతికేలా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తున్నామని, దీనిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి...

వద్ద ప్రారంభమైన ర్యాలీని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రారంభించగా, ముగింపు ర్యాలీకి ముఖ్యమంత్రి హాజరయ్యారు. అనంతరం రన్ విజేతలకు సీఎం నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పీఏసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.

**గిన్నిస్ రికార్డ్ యత్నం..**

గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. మూడు కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల విభాగాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో 5 వేల మంది పాల్గొన్నారు. ఉదయాన్నే స్టూడెంట్స్, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో సహా అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులు పాల్గొన్న ఈ ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది.

## తిరుమలలో మరోసారి చిరుత కలకలం

మొదటి పేజీ తరువాయి...

శ్రీవారి మెట్టు వద్ద ఉన్న కంట్రోల్ రూమ్ దగ్గరకు రాత్రివేళ వచ్చిన చిరుత కుక్కలను తరిమింది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. అయితే చిరుత సంచారంపై భక్తులు చెప్పగానే సెక్యూరిటీ గార్డు భయంతో కంట్రోల్ రూమ్ లోకి వెళ్లి తాళాలు వేసుకున్నారని సమాచారం. సెక్యూరిటీ గార్డు సైతం ఉదయం టీటీడీ అధికారులకు, అటవీ అధికారులకు చిరుత సమచారంపై సమాచారం ఇచ్చారు. వన్య మృగాల కదలికలు గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడానికి టీటీడీ అటవీ శాఖ చర్యలు చేపట్టింది.

**గతంలోనూ చిరుతల సంచారంతో టీటీడీ అధికారులు అలర్ట్**

తిరుమలలో మరోసారి చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గతంలో అలిపిరి కాలిబాట మార్గంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సమీపంలో కొన్ని చిరుతపులను అటవీశాఖ అధికారులు బంధించడం తెలిసిందే. తల్లిదండ్రులతో కలిసి స్వామి వారి దర్శనానికి వెళ్తున్న ఓ బాలుడిపై దాడి చేశాయి. ఓ సందర్భంలో అయితే చిన్నారిని లాక్కెళ్లి దాడిచేయగా చనిపోవడం భక్తులకు ఆందోళనకు గురిచేసింది. దాంతో తిరుమలలో భక్తులు గుంపులుగా వెళ్లాలని టీటీడీ సూచించింది. భక్తులకు మనోధైర్యం కోసం కర్రలను సైతం టీటీడీ ఇచ్చింది. కొన్ని వేళల్లో తిరుమలలో చిన్నారుల ప్రవేశంపై సైతం కొత్త రూల్స్ తీసుకొచ్చారు.

శ్రీవారి మెట్టు మార్గం, అలిపిరి కాలిబాట, ఘాట్ రోడ్డుల్లో చిరుత పులి సంచారం భక్తులతో పాటు టీటీడీని కలవర పెడుతోంది. ముఖ్యంగా కాలిబాట మార్గంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలో చిరుతల సంచారం ఎక్కువగా గుర్తించారు. కాలిబాట మార్గంలో తిరుమలకు వెళ్లాలంటేనే భక్తులు భయపడి పోయారు. గతంలో చిరుతల సంచారంతో టీటీడీ అధికారులు మధ్యాహ్నం 2 గంటల వరకే చిన్నపిల్లలను నడక మార్గంలో అనుమతించేలా చర్యలు చేపట్టారు. ఏడో మైలురాయి నుంచి గాలిగోపురం వరకూ హై అలర్ట్ జోన్‌గా ప్రకటించి భక్తులకు జాగ్రత్తలు చెప్పారు.

## 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులనే కొనుగోలు చేయండి

మొదటి పేజీ తరువాయి...



'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి నెలా లేఖలు, సూచనలు పంపుతున్న అసంఖ్యాక ప్రజలకు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని వారాలుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాకాలం 'జల సంరక్షణ' ఎంత ముఖ్యమో మనకు గుర్తు చేస్తుందన్నారు. ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందించేందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రత్యేక చొరవ 'క్రియేట్ ఇన్ ఇండియా' చేస్తోందని ఆయన ప్రశంసించారు. మన అమూల్యమైన వారసత్వం గురించి మనం గర్వపడాలని చెబుతూ, పురాతన %ఖూ% కళాఖండాలను స్వదేశానికి రప్పించిన విషయాన్ని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. మన వారసత్వం గురించి మనమందరం చాలా గర్విస్తున్నాము. నేను ఎప్పుడూ 'వికాస్ భీ, విరాసత్ భీ' అంటుంటాను. "మన పురాతన కళాఖండాలను యుఎస్‌కు తిరిగి ఇవ్వడం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి" అని ఆయన చెప్పారు. రాబోయే పండుగలకు ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలుపుతూ, పండుగ సందర్భంగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. మట్టితో తయారు చేసిన దీపాలను కొనుగోలు చేయడం వల్ల స్థానిక వ్యాపారులకు మేలు జరుగుతుందన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారిలా రేవంత్ తీరు

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం పర్యటన సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మూసీకి అంత ఖర్చు చేసేవారు రూ.150 కోట్లతో కనీస వైద్య సదుపాయాలు కల్పించలేరా? అని మండిపడ్డారు. 7 నెలల నుంచి మధ్యాహ్న భోజన బిల్లు రావట్లేదని ఆక్షేపించారు. గోదావరి నీళ్లు కాళేశ్వరం నుంచి కాక మరెక్కడి నుంచి తెస్తారు : కాళేశ్వరం కూలిపోయింది అంటూనే గోదావరి నీళ్లు తెస్తామంటున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి నీళ్లు కాళేశ్వరం నుంచి కాక మరెక్కడి నుంచి తెస్తారో చెప్పాలని హరీశ్ రావు ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారిలా వ్యవహరిస్తున్నారని, మూసీ పరీవాహక ప్రజలను బలవంతంగా ఇల్లు ఖాళీ చేయిస్తామంటే చూస్తూ ఊరుకోమని హరీశ్‌రావు హెచ్చరించారు. మూసీలో మురికి నీరు రాకుండా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## నస్రల్లా మృతిపై ఐరాసకు ఇరాన్

మొదటి పేజీ తరువాయి...

పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గతేడాది గాజాపై ఇజ్రాయేల్ మొదలైన యుద్ధం ప్రారంభంలోనే నస్రల్లాను అంతం చేసే ఆపరేషన్ ప్రారంభమైందని జో బైడెన్ పేర్కొన్నారు. హెజ్బొల్లా, హమాస్ వంటి ఇరాన్ మద్దతుగల ఉగ్రవాద గ్రూపులకు వ్యతిరేకంగా యుద్ధం చేస్తోన్న ఇజ్రాయేల్‌కు అమెరికా మద్దతు కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. నస్రల్లా ఆధ్వర్యంలో హెజ్బొల్లా కారణంగా వేలాది మంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోయారని బైడెన్ తెలిపారు. యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి పశ్చిమాసియాలో అమెరికా సైన్యాల భద్రతను మరింత మెరుగుపరచాలని రక్షణ కార్యదర్శికి ఆదేశించినట్లు బైడెన్ చెప్పారు. మరోవైపు, బీరుట్‌లో పరిస్థితుల నేపథ్యంలో దౌత్యవేత్తల కుటుంబసభ్యులు, అమెరికా పౌరులు ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ కోరింది. హెజ్బొల్లా కమాండర్‌లను హతమార్చడం వల్ల ఆ గ్రూప్‌ను అణచివేయలేరని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అన్నారు. నస్రల్లా మృతిపై ఆయన బహిరంగంగా సంతాపాన్ని ప్రకటించడం గమనార్హం. ఇజ్రాయేల్ చర్యలపై ఐరాస భద్రతా మండలి సమావేశం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తమ దౌత్య కార్యాలయాలు, ప్రతినిధులపై ఎలాంటి దాడులకు పాల్పడినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. "ఇరాన్ జాతీయ, భద్రతా ప్రయోజనాల కోసం ప్రతికార చర్య తీసుకోవడానికి అంతర్జాతీయ చట్టం ప్రకారం తన స్వాభావిక హక్కులను వినియోగించుకునే విషయంలో వెనుకాడదు' అని ఐరాసలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ స్పష్టం చేశారు. అటు, పాలస్తీనాకు మద్దతుగా నిలవడంతో పాటు శత్రువుపై యుద్ధం కొనసాగిస్తామని హెజ్బొల్లా ప్రకటించింది. అటు, హెజ్‌ల్లా అధినేత షేక్ హసన్ నస్రల్లా మృతిపై ఇజ్రాయేల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. నస్రల్లాను హతమార్చడంతో ఇజ్రాయేల్ లెక్క సరిచేసిందని ఆయన పేర్కొన్నారు. నస్రల్లా హత్య ఇజ్రాయెల్‌కు ఓ చరిత్రాత్మక మలుపుగా అభివర్ణించిన ఆయన... అనేక మంది ఇజ్రాయేల్, అమెరికా, ఫ్రెంచ్ పౌరుల హత్యలకు కారణమైన హంతకుడని అన్నారు. గత రెండు వారాలుగా లెబనాన్‌లో ఇజ్రాయేల్ జరిపిన దాడుల్లో 1000 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వేల మంది గాయపడ్డారు.

## ప్రభుత్వ భూమి అంగుళం కూడా
# ఆక్రమణకు గురి కానివ్వొద్దు

మొదటి పేజీ తరువాయి...



విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలాగ పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని అంతే కాకుండా అన్ని సందర్భాలలో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని మంత్రి అన్నారు. రాష్ట్రం మొత్తంలో సుమారు 972 మంది తహసీల్దార్లు ఉన్నారని, గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ ముఖాముఖ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. అంతే కాకుండా రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలకు మీరు ఇచ్చేసలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణలోనకి తీసుకుంటామని మంత్రి వివరించారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే నిరంతరం ఆలోచిస్తుందని, ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉండేలా మీరు ప్రజలకు సేవలందరిచాలని మంత్రి తెలిపారు. ధరణిలోని సమస్యలతో ప్రజలు, రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్ఓఆర్ చట్టాల రూపకల్పనను చేసారని మంత్రి అన్నారు. ఇక్కడ ఉన్నవారందరు ఎక్కువ శాతం రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని రైతుల సమస్యలు మీకందరికి తెలుసన్నారు. రెవెన్యూ శాఖలలో ఎంత నిజాయితీగా పనిచేసిన కూడా నిందలు తప్పవని అంతరాత్మను సాక్షిగా పెట్టుకొని పనులు చేయాలన్నారు. కార్యాలయాలలో సిబ్బంది కొరత, మౌళిక వసతులు, ఫర్నీచర్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోయిన మీరు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో మీరు ముఖ్య భూమిక వహిస్తున్నారని అభినందించారు. అందుకనుగుణంగా మీ సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మీరు తప్పు చేస్తే మీకు చెడ్డపేరు వస్తుందో లేదో గాని ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి అన్నారు.

# బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!
## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే.. ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు. నీ ధనదాహానికి బలవుతున్న జీవితాలు లక్షల్లో ఉన్నయ్ చీఫ్ మినిష్టర్.. కేటీఆర్ ఫైర్ నీ రూ. 1.50లక్షలకోట్ల మూసి ధన దాహానికి నగరంలో లక్షల జీవితాలో బలవుతున్నాయ్ మిస్టర్ చీఫ్ మినిష్టర్ అంటూ సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరం గుండెలు పగిలి, గూళ్లు చెదిరి.. ఆడబిడ్డల ఆవేదనలు, ఇంటిపెద్దల శాపనార్థాలతో నగరం రోధిస్తుందన్నారు. రెక్కలు, ముక్కలు చేసి కలల కుటీరాలను నిర్మించి కన్న బిడ్డలకు ఇవ్వలేకపోతున్నా అని ఒక తల్లి.. అమ్మలాంటి ఇల్లు వదిలి వేరే దిక్కు ఎలా పోతాం అంటూ మరో తండ్రి గుండెలు బాదుకుంటున్నారన్నారు. ఆడబిడ్డకు కట్నంగా ఇచ్చే ఇల్లు కూలుస్తారేమో అని ఓ తల్లి ఆత్మహత్య చేసుకున్న చేసుకుందని. భార్య కడుపుతో ఉన్నా



కనికరించరా అంటూ భర్త ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడన్నారు. నాడు రైతుల ప్రయోజనం కోసం 30వేల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే రిజర్వాయర్ నిర్మాణం విషయంలో 20 కార్లతో రైతులను రెచ్చగోడుతూ శవాలపై పేలాలు ఏరుకున్న సన్నాసి ఇప్పుడు ఎక్కడ పన్నావ్ అంటూ ధ్వజమెత్తారు. నాడు ఆలా నేడు ఇలా.. నీ అవసరానికి ఎంత నీచానికైనా తెగిస్తావ్ అని మరోమారు నిరూపించావ్ అంటూ ఘాటుగా స్పందించారు. మహా నగర ప్రజలు అధైర్యపడొద్దు ఇప్పుడు జరుగుతున్న ఈ ధ్వంసంలో తొందరపడి మీ ప్రాణాలను బలితీసుకోవద్దన్నారు. న్యాయ స్థానాలు ఉన్నాయని.. మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ, తాము ఉన్నామని ఫేస్‌బుక్ వేదికగా ప్రకటించారు. ఇదిలా ఉండగా.. జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్ కోలుకున్నారు. సోమవారం నుంచి మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించనున్నారు.

# భగవద్గీతతో సన్మార్గం, జ్ఞానం

**ఇస్కాన్ టెంపుల్ బృందం వెంకటపతి వాసుదేవ దాస్. కేశవి దేవి దాసి**

**చిలుకూరులో హరే రామ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే నామముతో భగవద్గీత ప్రచారం**



మొయినాబాద్, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం): ప్రజలు సన్మార్గంలో నడిచేందుకు భక్తి భావం కలిగి ఉన్నప్పుడే క్రమశిక్షణతో విజ్ఞానంతో ఆరోగ్యంగా జీవించగలుగుతారని ఇస్కాన్ టెంపుల్ బృందం వెంకటపతి వాసుదేవ్ దాస్ కేసవి దేవి దాసి లు పేర్కొన్నారు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలోహొ ఇస్కాన్ బృందంతో చిలుకూరులో శనివారము భగవాన్ నామ స్మరణ కీర్తనలు భగవద్గీత ప్రవచనాలు సంకీర్తనలు ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ బృందం వెంకటపతి వాసుదేవ దాస్ కేశవి దేవి దాసిలు మాట్లాడుతూ ప్రజలు భక్తి భావం కలిగి ఉన్నప్పుడే ఆరోగ్యంగా క్రమశిక్షణతో ఉంటారని సూచించారు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో మంచి ఆలోచనతో క్రమశిక్షణతో విజ్ఞానంతో మంచి మార్గంలో పయనిస్తారని సూచించారు భక్తి భావం కలిగిన ప్రతి ఒక్క వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉ ఒటుందన్నారు అదేవిధంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా వెళ్తారని తెలిపారు. చిలుకూరి గ్రామంలో గల్లి గల్లి లో ఆటపాటలతో శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు భగవన్నామ స్మరణ కీర్తనలు భగవద్గీత ప్రవచనములు సంకీర్తనలు ప్రచారం చేసారు ప్రతి శనివారము చిలుకూరి గ్రామంలో భగవద్గీత ప్రవచనాలు సంకీర్తనలు బోధిస్తామని తెలియజేసారు. ఈ అవకాశమును గ్రామ ప్రజలందరు వినయోగించుకొని భగవంతుడు తెలిపిన మార్గములో నడుచుకొని మంచి సమాజమునకు తొడపడాలి అని కోరుచున్నారుఈ కార్యక్రమంలో భగవద్గీత పుస్తకములను భక్తులకు పంపిణీ చేశారు అదేవిధంగా ఇస్కాన్ టెంపుల్ నుంచి తెచ్చిన ప్రసాదములను అందజేశారు ఈ కార్యక్రమంలో , చిలుకూరుహొగ్రామస్తులు పెద్ద చిన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం

బుద్వేల్, సెప్టెంబర్29(ప్రభాత ఉదయం) : రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ వద్ద జరిగింది. కర్మాన్ ఘాట్ క్రాంతి నగర్ కు చెందిన పి. మధుసూదన్ రెడ్డి( 57) తన ద్విచక్ర వాహనం ఏపీ 29 - సి9150 పై హిమాయత్ సాగర్ నుంచి రాజేంద్రనగర్ వైపు వస్తున్నాడు. హనుమాన్ నగర్ పత్తి కుంట వద్ద కుడివైపున ఉన్న హెూటల్ వద్దకు వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్సై మౌనిక సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన పి. మధుసూదన్ రెడ్డి



## సంవత్సరం వయస్సులో చేరదీసి.... చదివించి... వివాహం చేస్తున్న సెయింట్ అల్ఫోన్సా కరుణాలయం

**అక్టోబర్ 2న సాయంత్రం 7 గంటలకు బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ సెయింట్ అల్ఫోన్సా కరుణాలయం లో పెళ్లి**

బుద్వేల్, సెప్టెంబర్29(ప్రభాత ఉదయం) : అది 2002 సంవత్సరం.... సికిందరాబాద్ రైల్వే స్టేషన్ లో సంవత్సరం వయసున్న కుమార్తె తో ఓ తల్లి కనిపించింది. ఆమె వద్దకు రైల్వే సిబ్బంది వెళ్లి వివరాలు సేకరించగా మాది ఒడిస్సా అని చెప్పింది. ఎవరు లేరని చెప్పింది. దీంతో రైల్వే సిబ్బంది సెయింట్ అల్ఫోన్సా కరుణాలయం కు సమాచారం అందించి తల్లి, బిడ్డలను ఆ ఆశ్రమంలో చేర్పించారు. తల్లి పేరు సమర్పిత కాగా ఆ బాలిక కు క్రిస్టినా అని నామకరణం చేశారు. క్రిస్టినా ను షామీర్ పేట్ అలియాబాద్ లోని ఆశ్రమం లో చేర్పించి చదువు చెప్పించారు. ఆ తర్వాత కేరళ పంపించి ఇంటర్ వరకు చదివించారు.

**అక్టోబర్ 2న వివాహం. :**

తమ కరుణాలయంలో పెంచి పెద్ద చేసిన క్రిస్టినా కు అక్టోబర్ 2వ తేదీన షామీర్ పేట్ కు చెందిన బొమ్మ వికాస్ తో వివాహం జరిపిస్తున్నారు. అందుకు బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లోని సెయింట్ అల్ఫోన్సా కరుణాలయం ఫాదర్ రెవరెండ్ థామస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. క్రిస్టినా తల్లి సమర్పిత ప్రస్తుతం ఈ కరుణాలయం లోనే ఆశ్రయం పొందుతోంది.



## ప్రతి బూతుకు 200 మంది చేత సభ్యత్వం చేయించాలి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29(ప్రభాత ఉదయం) ప్రతి బూత్ లో 200 మంది చేత సభ్యత్వం చేయించాలని పార్టీ శ్రేణులకు అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు షాబాద్ విజయ్ కుమార్ కోరారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్గూడలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ శివ నగర్ కాలనీ బూత్ నెంబర్ 230 లో ఇంటింటికి తిరిగి ప్రజలను 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించి, నమో యాప్ ద్వారా బీజేపీ సభ్యత్వ నమోదు ను చేపట్టారు. అత్తాపూర్ డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు సులిగే మల్లేష్ ... ఇంట్లో బూత్ నెంబర్ 230 లో మన గౌరవ ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమము114 వ ఎపిసోడ్ వీక్షించారు. పార్టీ నాయకులు మల్లారెడ్డి , అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్, మూసి ప్రక్షాళన కమిటీ కన్వీనర్ ఎస్ జయానంద రెడ్డి , సులిగే శ్రీనివాస్, గొల్ల అనిల్, పి. సంతోష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.



బాక్సింగ్‌లో పథకాలు సాధించిన విద్యార్థుల ను అభినందిస్తున్న భారతీయ విద్యాభవన్ విద్యాశ్రం ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవి కిరణ్

## సీబీఎస్ఈ సౌత్ జోన్ బాక్సింగ్ పోటీలలో రాజేంద్రనగర్ భారతీయ విద్య భవన్ విద్యాశ్రం విద్యార్థుల ప్రతిభ

**జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కౌసర్ ఫాతిమ**

బుద్వేల్, సెప్టెంబర్29(ప్రభాత ఉదయం): సీబీఎస్ఈ సౌత్ జోన్ బాక్సింగ్ పోటీలలో రాజేంద్ర నగర్ భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమం కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 18 ,19, 20 తేదీలలో తమిళనాడు చెంగల్ పట్టులోని శ్రీ గోకులం పబ్లిక్ స్కూల్ లో జరిగిన సీబీఎస్ఈ సౌత్ జోన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో రాజేంద్రనగర్ లోని భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమ్ కు చెందిన కౌసర్ ఫాతిమ అండర్ 17 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి సీబీఎస్ఈ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించింది . అండర్ 17 విభాగం బాక్సింగ్ లో పాల్గొన్న చుప్పీతా యాదవ్ బ్రాంజ్ మెడల్ గెలుచుకోగా, లక్ష్మీనరసింహ అండర్ 14 విభాగంలో బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు . అక్టోబర్ 17 నుంచి 20వ తేదీ వరకు హర్యానా మహేందర్ఘర్ లోని ఎస్డీ సీనియర్ సెకండరీ స్కూల్ లో జరగనున్న సీబీఎస్ఈ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో కౌసర్ ఫాతిమ పాల్గొననున్నారు. వీరిని భారతీయ విద్యా భవన్ విద్యాశ్రం యాజమాన్యం, ప్రిన్సిపల్ డాక్టర్ బి . రవి కిరణ్, ఫిజికల్ డైరెక్టర్ బి మురళీకృష్ణ , ఎన్. సంతోష్ తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఫాతిమా తల్లిదండ్రులు తమ కుమార్తె సిబిఎస్ఈ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## గుండెపోటుపై ప్రతి ఒక్కరికి సిపిఆర్ అవగాహన ఉండాలి: చిన్న జీయర్ స్వామి

**మూడు వేల మందికి అవగాహన కల్పిస్తాం: గుండె వైద్య నిపుణులు డాక్టర్ హనుమంత రెడ్డి**



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న చిన్న జీయర్ స్వామి




సిపిఆర్ పై అవగా హన కల్పిస్తున్న వైద్యులు

శంషాబాద్, సెప్టెంబర్ 29( ప్రభాత ఉదయం ) గుండెపోటుతో ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని గుండెపోటు వచ్చిన వారికి తక్షణం అందించే సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉన్నదని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రి సహకారంతో శంషాబాద్ మండలం శంకరపురం గ్రామానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి. చర్మ వైద్యాన్నిపుణులు డాక్టర్ మిథిని రెడ్డి సంయుక్తంగా శ్రీరామ నగరంలోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ... మారిన పరిస్థితుల కారణంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్యానికి గురవుతున్నారని అయితే రోగం వల్ల వచ్చే వ్యాధి కన్నా ఫలానా వ్యాధి సోకిందని తెలిస్తేనే ప్రజలు అధికంగా భయపడుతున్నారని అన్నారు. గుండెపోటు అనేది చాలా ప్రమాదకరమైనదని ఈ జబ్బు వచ్చిన వెంటనే ప్రథమ చికిత్స చేయడం కోసం సిపిఆర్ విధానం ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. గుండెపోటు వచ్చిన వెంటనే గుర్తించి వైద్యులు సూచించిన విధంగా సిపిఆర్ చేస్తే మనిషి బతికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనిసూచించారు. లావా పేక్ష లేకుండా సిపిఆర్ విధానం పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ దంపతులు మితిని రెడ్డి. హనుమంత రెడ్డి లను ఆయన అభినందించారు. సిపిఆర్ వైద్య విధానం పై అవగాహన ఉంటే అనేకమంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని చిన్న జీయర్ స్వామి సూచించారు. తాను శంషాబాద్ మండలంలో జన్మించినందున గుండెపోటుతో ఈ ప్రాంత ప్రజలకు రక్షణ కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్ హనుమంత రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఉద్యోగులు, వైద్య సిబ్బందికి అవగాహన ఉంటే తమ పరిసరాల్లో గుండెపోటు సంఘటనలు జరిగితే వెంటనే ప్రథమ చికిత్స చేసే అవకాశం ఉంటుందని హనుమంత రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన దాదాపు మూడు వేల మందికి సి పి ఆర్ విధానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రిదండి అహోబిల స్వామి. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్. డాక్టర్ మనోజ్ కుమార్ . డాక్టర్ అబ్దుల్ ఖాదర్. డాక్టర్ పార్థసారథి. స్థానిక మాజీ సర్పంచ్ వద్దే సుజాత చంద్రయ్య. కారుకొండ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ మంత్రులు కేటీఆర్, సబితా రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి**
**బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి**
**హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలుస్తున్న ప్రభుత్వం**
**మూసి బఫర్ జోన్‌లో నిర్మించిన ఇండ్లకు మార్కింగ్ చేసిన ప్రాంతాన్ని పరిశీలించనున్న మాజీ మంత్రులు.. ప్రజలను మభ్యపెట్టడానికే హైడ్రా తెరపై**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజలను మరోసారి మోసం చేయటానికి హైడ్రా పేరుతో పేదల ను భయభ్రాంతులకు గురిచేతోందని రాజేంద్రనగర్ సర్కిల్ భారత్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గల మూసి బఫర్ జోన్ ప్రాంతాలలో హైడ్రా అధికారులు మార్క్ చేసిన ఇండ్లను మాజీ మంత్రులు కేటీఆర్, సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు, యువనేత కార్తీక్ రెడ్డి లు సోమవారం పరిశీలించనున్నారని ఆయన పేర్కొన్నారు. సర్కిల్ భారత్ రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(ప్రభాత ఉదయం)ప్రతీ ఒక్కరి ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీహరి అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టుల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆదివారం ఎల్లో, ఎల్లో ఒన్, గ్రీన్, బ్లూ, రెడ్ బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ శ్రీనివాసులు, రామేశ్వరీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పది సంవత్సరాలుగా పాడైన రోడ్లను పట్టించుకోకుండా... కొత్తగా ఏర్పడిన కాలనీలకు రోడ్లు వేస్తారా

**ఇదెక్కడి న్యాయం: బీజేవైఎం నేత సూరెడ్డి వినయ్ రెడ్డి**

బుద్వేల్, సెప్టెంబర్29(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ బస్తీలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. రోడ్లు పాడై పది సంవత్సరాలు కావస్తున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు. తమ బస్తీలో రోడ్లు వేయాలని అధికారులను ఎన్నిసార్లు కలసి వేడుకున్నా.. పట్టించుకోవడంలేదని బస్తివాసులు వాపోయారు. అస్తిపన్ను ప్రతి ఒక్కరు కడుతున్నారని రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**కొత్తగా వెలసిన కాలనీలో కోటి రూపాయలతో రోడ్లు :**

ఎన్నో సంవత్సరాలుగా ఉన్న గగన్ పహాడ్ బస్తీలో రోడ్లు వేయమని అడుగుతుంటే పట్టించుకోని అధికారులు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొత్తగా వెలసిన డ్రీమ్ ఇండియా, డ్రీమ్ ఎవెన్యూ ప్రాంతాలలో మాత్రం కోటి రూపాయలతో రోడ్లు వేయడానికి శ్రీకారం చుడుతున్నారు. ఇదెక్కడి న్యాయమంటూ బీజేవైఎం రాజేంద్రనగర్ నియోజకవర్గ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు గగన్ పహాడ్ పాత బస్తీలో రోడ్లు వేయాలని కోరుతున్నారు.





అద్వాన్నంగా మారిన గగన్ పహాడ్ రోడ్లు




సుమారు కోటి రూపాయల తో కొత్తగా ఏర్పడిన డ్రీమ్ ఇండియా వద్ద వేయడానికి శిలాఫలకం ఏర్పాటు చేసిన అధికారులు

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం

## టీయుడబ్ల్యూజే(ఐ జెయు) మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

## కూకట్‌పల్లిలో ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకరణ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం) జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులో జర్నలిజానికి మరింత గడ్డుకాలం రానందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ... ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు. అర్హులందరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా



జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి,గంగరాజు, నరసింహారావు, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్ రావు, మురళీ , నిమ్మల శ్రీనివాస్, హరిబాబు,సామెల రాము తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలి

## బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కారుకొండ ప్రదీప్



శంషాబాద్, సెప్టెంబర్ 29( ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ వెంటనే రేషన్ కార్డులు అందజేయాలని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి కారుకొండ ప్రదీప్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు అందజేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయాలకే పరిమితమయ్యారని దీనితో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విజయదశమి నాటికి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయాలని లేదంటే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం రాజకీయాలకే పరిమితం అయ్యాయని ఆరోపించారు. 11 ఏళ్లుగా ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయకపోవడం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రేషన్ కార్డుల కోసం నిరుపేద ప్రజలు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారని వారికి రేషన్ కార్డులు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని సూచించారు. రేషన్ కార్డులు లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉచిత బియ్యం పథకానికి ప్రజలు నోచుకోలేకపోతున్నారని స్పష్టం చేశారు.



# గిరిజన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య

శంషాబాద్,సెప్టెంబర్ 29.(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని పెద్దతుప్రా అనుబంధ గ్రామమైన రషీద్ తండాకు చెందిన కేతవత్ చిన్న తుల్చయ ఆదివారం మృతి చెందాడు. చిన్న తుల్జా మృతదేహానికి స్థానిక మాజీ సర్పంచ్ శంషాబాద్ మండలం బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య నివాళులు అర్పించారు . ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు , లక్ష్మణ్, గోవింద్, భిక్య,అరవింద్,సేవ్య,శ్రీను, తేజ్య,పరామర్శించారు.



ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

# జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బండల వెంకట రాములు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(ప్రభాత ఉదయం)గద్వాల్ పట్టణంలోని కేవిస్ ఫంక్షన్ హాల్ ఆదివారం గద్వాల్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా, రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జోగుళాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా బండల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శిగా వి.విజయ్ కుమార్, కోశాధికారిగా పి.త్యాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎండీ. బషీర్, కె.వెంకట్రాములు (రోషి), ఎల్ విష్ణు, పి. నవీన్, పి. తిరుమలేష్, జగన్, అసిస్టెంట్ సెక్రటరీలుగా కె.శివ నాగరాజు, ఎం. నగేష్, కె మధు, జాయింట్ సెక్రటరీలుగా వి.శ్రీనివాస రెడ్డి, టి. వెంకటేష్ (మండేలా), పి.ప్రశాంత్ గౌడ్, రాజారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆనంద్ కుమార్, కె. చక్రధర్, ఝూడే శ్రీను. లీగల్ అడ్వైజర్ లుగా పూజారి శ్రీధర్, బండల పాండు, కార్యవర్గ సభ్యులుగా నల్లన్న(పోలీస్), హాలిమ్, పి. చిన్న, ఎం. కిరణ్, టి.రాజసింహ, టి.శ్రీను( హోంగార్డు), రామకృష్, రాబిన్, విజయ్, క్రిష్ణ, వెంకటేష్ (భద్ర), జయరాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఫాల్గుణ మాట్లాడుతూ ఫుట్‌బాల్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారులు వచ్చేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో అద్భుతమైన వసతులు ఉన్నాయని, వాటిని సరైన పద్ధతిలో వినియోగించుకుని ముందుకు వెళ్లాలని, అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో గద్వాలకు వన్నెతెచ్చేలా సీనియర్ క్రీడా కారులు కృషి చేయాలని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో రాణించాలని, క్రీడాకారుల ఎదుగుదలకు జిల్లా అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవై ఎస్ఓ బిఎస్. ఆనంద్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పి. జితేందర్, సీనియర్ క్రీడాకారులు ఎస్ వి. నారాయణ, త్యాగరాజు, బషీర్, విష్ణు తదితరులు ఉన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమనికి హాజరైన ఎమ్మెల్యే



వృత్తిలో మంచి సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ...



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(ప్రభాత ఉదయం)సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి దేవి చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వాలన చేశారు. అనంతరం ప్రవేట్ స్కూల్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.... ముందుగా ప్రైవేటు స్కూల్ లో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న వారికి హార్దిక శుభాకాంక్షలు. ఒక ప్రాంత అభివృద్ధికైనా, దేశం అభివృద్ధికైనా, దేశ నాగరికతకు ఒక చిహ్నంగా చూడాలంటే విద్య అనేది ఒక కొలమానంగా ఉంటుందన్నారు. విద్య అనేది ఒక ఉద్యోగానికో, వృత్తి కోసమే అనేది కాదు, ఉన్నతమైనటువంటి విలువలతో సమసమాజ స్థాపన కోసం హక్కుల పరిరక్షణ కోసం ఒక గౌరవప్రదమైన విలువలతో కూడినటువంటిదన్నారు. సమాజాన్ని, ప్రపంచాన్ని అర్థం చేసుకోగలిగే శక్తి విద్య ద్వారా మనిషి పొందగలుగుతారన్నారు. ఇవాళ గొప్ప గొప్ప చదువులు చదివిన వారు కూడా వ్యాపారం, వ్యవసాయం , వారి తల్లిదండ్రుల వ్యాపారాలను కంటిన్యూ చేస్తున్నారన్నారు. ఏ పని చేయాలన్నా, సమాజంలో గౌరవంగా బతకాలన్నా దానికి విద్య తప్పనిసరి అని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చిన్న చూపు చూడడం సరైంది కాదని, వారు కూడా ఎంతో చక్కగా చదువుకొని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూళ్ల పైన కొంతమంది అపనిందలు వేయడం మానుకోవాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్స్ లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే దిశగా అసోసియేషన్ కృషి చేయాలని కోరారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూల్లో పైదాడిని ఖండిస్తూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం, టీచర్స్, డ్రైవర్లు, ఏకతాటిపై నిరసన రావడం అభినందనీయమన్నారు. తాటిగా కలిసిమెలిసి ఉన్నారు ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాబునాయుడు మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో ప్రభుత్వ, స్కూల్ ప్రైవేటు పాఠశాలలు రెండు రెండు కళ్లు లాంటివని అన్నారు. ప్రైవేటు స్కూల్లో ప్రస్తుతం టెక్నాలజీ పరంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థలు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యా బోధనను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబు నాయుడు, గౌరవ అధ్యక్షుడు బీచుపల్లి, కార్యవర్గ సభ్యులు, ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవోపా జిల్లా అధ్యక్షునిగా మరిడి శ్రీకాంత్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(ప్రభాత ఉదయం)ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా మరిడి శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి వసతి గృహం నందు ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర నాయకులు పోల శ్రీధర్, కండికొండ శ్రీనివాస్, కలకొండ సూర్యనారాయణ కండే కుమారస్వామి, ఆముదాల నరసింహస్వామి, చిలుకురి.శివశంకర్, బాలక్రిష్ణ నూతన కార్యవర్గ ఎంపికను పర్యవేక్షించారు. జోగుళాంబ గద్వాల జిల్లా అవోపా జిల్లా అధ్యక్షుడిగా మరిడి శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ...అనేక సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను గతంలో అనేక నిర్వహించామని, మళ్లీ అదే పద్ధతిలో పనిచేస్తామన్నారు. నూతన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ ను ఆర్యవైశ్య సంఘం నాయకులు, పూలమాలతో సన్మానించారు.

శ్రీకాంత్ ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు




# టీయూడబ్ల్యూజే (ఐజేయు)లో చేరిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు

## స్వాగతించిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ కోటగడ్డ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాత ఉదయం) జర్నలిస్టుల పక్షపాతిగా నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం( టీయూడబ్ల్యూజే-ఐజేయు) పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. ఆదివారం సూరారం లోని కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 కి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యుజె లో చేరారు. యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కోటగడ్డ శ్రీనివాస్, పి సాయిబాబాలతో కలిసి ఆయన సభ్యత్వాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకమునుపు నుంచి జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తున్న సంఘం తమదేనన్నారు. గడిచిన 10 ఏళ్ల కాలంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరం మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సంక్షేమానికి మంచి రోజులు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత, ఇండ్ల స్థలాల కేటాయింపుకై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న జర్నలిస్టుల వివరాల



సేకరణకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ ( హెచ్ఎంటీవీ), సాక్షి శర్మ, ఈటీవీ రమణ, టెన్ టీవీ ప్రవీణ్, టీవీ5 ప్రవీణ్, ఐ న్యూస్ భాస్కర్ రెడ్డి, బి ఆర్ కే న్యూస్ సంతోష్, తదితరులు యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, యూనియన్ జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నాగేంద్ర చారి, రాజు మన తెలంగాణ, లక్ష్మణ్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.